తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాదాద్రి భువనగిరి

www.janamsakshi.org

గురువారం 11 డిసెంబర్ 2025

పేజీలు : 8







# ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

## ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం బ్యూరో (జనంసాక్షి)**
మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే గ్రామాల్లో పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేశామని, ప్రజలు ఎటువంటి ఒత్తిళు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపు నిచ్చారు.డిసెంబర్ 11న మొదటి విడతలో నిర్వహించే గ్రామ పంచాయతీల ఎన్నికల సందర్భంగా రఘునాథపాలెం మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణం నందు ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ లో వినియోగించే ఎన్నికల సామాగ్రిని పరిశీలించి, పోలింగ్ సిబ్బందితో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పలు సూచనలు చేస్తూ, ఓటర్ లకు బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, పివో డైరీ నింపడం, అన్ని ఫార్మ్ ఎలా నింపాలి, ఏజెంట్స్ సిగ్నేచర్ తీసుకోవడం, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీలింగ్, ఓట్ల కౌంటింగ్, సర్పంచ్ నియామక పత్రాలు ఇవ్వడం, ఉప సర్పంచ్ ఎన్నిక తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులు నిర్వహించే వారు, వారికి ఏర్పాటు చేసిన చోటనే బస చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా మిగతా 2లో

మొదటి విడత గ్రామ పంచాయతీ పోలింగ్ కు సర్వం సిద్ధం

ఉదయం 7 నుండి ఒంటి గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ

అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు



## కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులను

# గెలిపించండి

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**రామన్నపేట డిసెంబర్ 10 (జనంసాక్షి):**
గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపిన సర్పంచ్, వార్డ్ అభ్యర్థులను గెలిపిస్తే ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామ సర్పంచ్ అభ్యర్థి పూస బాలనర్సింహ, బోగారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి గంపల రామచంద్రారెడ్డి, దుబ్బాక గ్రామ సర్పంచ్ అభ్యర్థి గట్టు యాదయ్య , వార్డు సభ్యులకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు పూస బాలకిషన్, గంగుల వెంకట్ రాజిరెడ్డి, గుత్త నర్సిరెడ్డి, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

## కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవార్

**తుంగతుర్తి డిసెంబర్ 10 (జనంసాక్షి)**
జిల్లాలో మొదటి విడత ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు, బుధవారం తొలివిడత సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో పోలింగ్ నిర్వహణకు అవసరమైన సామాగ్రి పిఓలకు ఏపీవోలకు ఇతర సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఇస్తున్న సామాగ్రిని పరిశీలించి సిబ్బందికి సూచనలు అందజేశారు, జిల్లాలో జరుగుతున్న స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల నిర్వహణలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు, పోలింగ్ ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించి మధ్యాహ్నం ఒంటిగంటకు పూర్తి చేయాలని రెండు గంటల నుండి కౌంటింగ్ మొదలవుతుందని తెలిపారు. జిల్లాలో మొదటి విడతలో 159 గ్రామ పంచాయతీలు ఉండగా 152 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరుగుతున్నట్లు తెలిపారు.1403 పోలింగ్ కేంద్రాలు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. స్టేజ్ 1కు 52 మంది రిటర్నింగ్ అధికారులు ఉండగా, స్టేజ్ 2 కు 152 మంది రిటర్నింగ్ అధికారులు నియమించి నట్లు తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీకి



నియమించిన ఒక ఆర్ ఓ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలను బట్టి పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రతి వార్డుకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఈరోజు పోలింగ్ సిబ్బందికి ఎన్నికల పోలింగ్ సామాగ్రిని పంపిణీ చేసినట్లు తెలిపారు.ప్రతి ఓటరు హక్కును వినియోగించుకునే వాతావరణం ఏర్పడాలని అన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన ఏ చిన్న అనుమానం వచ్చినా వెంటనే చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు.పోలింగ్ స్టేషన్ల వద్ద తగిన పోలీసు బందోబస్తు, సీసీ కెమెరాలు, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత శాఖలకు సూచించారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే విధంగా ఎన్నికలు పూర్తిగా సజావుగా జరిగేలా చర్యలు కొనసాగుతాయని అన్నారు.

# హోదాను వదిలేశారు.. అందరిలో ఒకరయ్యారు..

## ఇదీ అసలైన అధికారి తీరు!"

## ప్లేటు పట్టుకుని క్యూలో నిల్చున్న దృశ్యం చూసి ఫిదా అయిన జనం..

## పినపాక తహశీల్దార్ సింప్లిసిటీకి 'సెల్యూట్'!"

**పినపాక, డిసెంబర్ 10 (జనంసాక్షి):**
కుర్చీ ఉంటేనే 'కిక్కు' అనుకునే రోజులివి. హోదా ఉంటే దర్జా చూపించాల్సిందే అనుకునే సమాజం ఇది. కానీ.. "పదవి అనేది ప్రజలకు సేవ చేయడానికి మాత్రమే.. పెత్తనం చేయడానికి కాదు" అని చేతల్లో చేసి చూపించారు ఆ అధికారి. ఆయనే పినపాక తహశీల్దార్ గొంది గోపాలకృష్ణ. బుధవారం పినపాక హైస్కూల్‌లో కనిపించిన దృశ్యం చూసి ప్రతి ఒక్కరూ ఆయన సంస్కారానికి రెండు చేతులెత్తి మొక్కుతున్నారు.




**ముచ్చట గొలిపిన నిరాడంబరత**

పంచాయతీ ఎన్నికల వేడి రాజుకుంటున్న వేళ.. క్షేత్రస్థాయిలో పరిశీలనకు వచ్చిన తహశీల్దార్ గోపాలకృష్ణ చేసిన పని ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యింది. మధ్యాహ్న భోజన సమయంలో.. తన కోసం ప్రత్యేక వంటకాలు లేవు, ప్రత్యేక టేబుల్స్ లేవు, హడావిడి చేసే భజనపరులు లేరు. సాటి ఎన్నికల సిబ్బందితో పాటు చేతిలో ప్లేటు పట్టుకున్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా క్యూలైన్‌లో ఓ సామాన్యుడిలా నిల్చొని వడ్డించుకున్నారు.

**బాస్ కాదు. బాధ్యత గల లీడర్**

సాధారణంగా ఆ స్థాయి అధికారి వస్తే.. సిబ్బందికి హడల్. కానీ గోపాలకృష్ణ మాత్రం.. "నేను మీ బాస్‌ని కాదు.. మీలో ఒకడిని" అన్నట్టుగా సిబ్బంది పక్కనే కూర్చుని సహపంక్తి భోజనం చేశారు. ఆయనలోని ఈ కలుపుగోలుతనం అక్కడున్న ఎన్నికల సిబ్బందిలో కొండంత ధైర్యాన్ని, ఉత్సాహాన్ని నింపింది.

**హ్యాట్సాఫ్ ఆఫీసర్..!**

గొంది గోపాలకృష్ణ .. మీరు కేవలం విధులే నిర్వహించలేదు.. విలువల పాఠం కూడా నేర్పారు. అధికారం తలకెక్కని మీలాంటి అధికారే ఈ సమాజానికి నిజమైన ఆదర్శం. పినపాక ప్రజల తరఫున మీకు మా సెల్యూట్!

# ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

## ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ డిసెంబర్ 11 గురువారం మొదటి విడతలో జిల్లా నందు ఏడు మండలాలలో సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని, ఆ తర్వాత మధ్యాహ్నం రెండు గంటల నుండి కౌంటింగ్ నిర్వహించి, ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి చేసి ఫలితాలను వెల్లడిస్తా మన్నారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఏలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించా మని వివరించారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లొకేషన్స్ గుర్తించి క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరా ద్వారా నిరంతర పర్యవేక్షిస్తామని, సెన్సిటివ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీ పోలింగ్ లో ప్రజలు ఎటువంటి ఒత్తిడులు, భయాందోళనలు లేకుండా తమ ప్రజాస్వామ్యమైన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలని అన్నారు. గ్రామంలో ప్రతి ఓటు విలువైనదని, ఓటర్లు అందరూ నిర్ణీత సమయానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చి, ఎవరి ప్రభావానికి లోను కాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని కలెక్టర్ కోరారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో పూర్తి అయ్యే వరకు గ్రామాలలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని, మొదటి, రెండవ దశలో ఎన్నికైన అభ్యర్థులు, ఇతరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించ రాదని, ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలలో సైతం ఎన్నికల కోడ్ అమలులోనే ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.పోలింగ్ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, తాగు నీరు, కూర్చునే ఏర్పాట్లు, ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు సహాయక చర్యలు చేపట్టాలని అధికారు లను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నరసింహారావు, రఘునాథపాలెం తహసీల్దారు శ్వేత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రామన్నపేటలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటా విస్తృత ప్రచారం

**రామన్నపేట, డిసెంబర్ 10 (జనంసాక్షి):** రామన్నపేట మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా పట్టణ కేంద్రంలోని 1,2,3 వార్డుల్లో సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గరికె సత్యనారాయణ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దిన్, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోదాస్ పృథ్వీరాజ్, వనం చంద్రశేఖర్, సాల్వేరు అశోక్, మహమ్మద్ నాసర్, బొడ్డు సాలయ్య, మొహమ్మద్ అక్రం, గోదాసు శ్రీమన్నారాయణ, కొమ్ము నాగరాజు, ఆముద లక్ష్మణ్, గౌలుసుల ప్రసాద్, కోట సుధాకర్, సింగరాజు యశ్వంత్, బుర్రి రవీందర్, మొహమ్మద్ అజార్, రాపోలు ఉపేందర్, కొమ్ము రామస్వామి, శేఖర్, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, బాలగోని మల్లయ్య, వీరమల్ల వెంకటయ్య, ఊట్కూరి భగవంతు, గంగాపురం యాదయ్య, సిహెచ్ మల్లేష్, ఊట్కూరి కృష్ణ, రమేష్, ఐలాపురం నరసింహ, ఊట్కూరి శంకర్, పల్లె మల్లేష్, గంగాపురం నవీన్, ఊట్కూరి శివ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ అభివృద్దే తన లక్ష్యం

### కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పైళ్ళ చందన వెంకటరెడ్డి

**రామన్నపేట, డిసెంబర్ 10 (జనంసాక్షి):** గ్రామ అభివృద్దే తన లక్ష్యం ప్రజలకు సేవలు అందిస్తామని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పైళ్ల చందన వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఇస్కిల్ల గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 8వ వార్డులో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలిసి ఆశీర్వాదం కోరారు.తనను సర్పంచ్‌గా ఎన్నుకుంటే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డులలో ఉన్న ప్రధాన సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. "మహిళలకు, యువతకు ప్రాధాన్యతనిస్తూ, ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందేలా కృషి చేస్తాను. అభివృద్ధికి ఒక అవకాశం ఇవ్వండి," అని ఆమె ఓటర్లను కోరారు.

## ఎమ్మెల్యే ఎంపీల సహకారంతో యాద్గారిపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

### కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి



**మిర్యాలగూడ, , డిసెంబర్ 10( జనంసాక్షి)** యాదగారిపల్లి గ్రామ ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే ఎమ్మెల్యే ఎంపీల సహకారతో యాదగారపల్లి గ్రామాన్ని మిర్యాలగూడ పట్టణంతో సమానమైన అభివృద్ధిని చేసి ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని సిపిఐ, సిపిఎం మిత్రపక్షాలు తోపాటు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం మిర్యాలగూడ మండలం యాదగారిపల్లి గ్రామంలో మిత్రపక్షాలు తోపాటు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గడప గడప తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజాపాలనలో ప్రజలు ఎంత స్వేచ్ఛగా ఉన్నారో అవగాహన కల్పిస్తూ ఎన్నికల ప్రచారంలో దూసుకు పోతున్నారు. గ్రామంలో ప్రజలు, మహిళలు అడుగడుగున సర్పంచ్ అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డికి బ్రహ్మరథం పడుతూ అభిమానాన్ని చాటుకుంటూ ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, ఎంపీ రఘువీర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ల సహకారంతో యాదగారి పల్లి గ్రామంకు ప్రత్యేకమైన అభివృద్ధి నిధులను తీసుకువచ్చి అద్భుతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. ఇప్పటికే శెట్టిపాలెం నుండి అవంతిపురం వరకు యాదగారపల్లి నుండి 4లైన్ల రోడ్డును నిర్మించడంతోపాటు, మిర్యాలగూడ పట్టణ నుండి యాదగారిపల్లి గ్రామం వరకు డబల్ రోడ్డు నిర్మాణాన్ని చేపడుతున్నట్లు వివరించారు. అదేవిధంగా ఉచితంగా వాటర్ ప్లాంట్ల ఏర్పాటు చేసి మంచినీటి ఎద్దడి లేకుండా ప్రజలకు అందిస్తానని తెలిపారు. అంతేకాకుండా పెండింగ్లో ఉన్న అన్ని పనులను పూర్తిచేసేందుకు ప్రభుత్వ సహకారంతో కృషి చేస్తానన్నారు. ప్రజలు తనను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు తదితరులు ఉన్నారు..



## మాలధారణ చేసిన అయ్యప్ప స్వాములకు బిక్ష (అన్నప్రసాదం)

**చండూరు డిసెంబర్ 10 (జనంసాక్షి)** అన్నదాన ప్రభువే శరణం అయ్యప్ప అన్నదాత సుఖీభవ. మాలధారణ చేసిన అయ్యప్ప స్వాములకు బిక్ష (అన్నప్రసాదం) ఏర్పాటు చేస్తే తమకు మంచి జరుగుతుందనే భక్తి భావనతో భక్తులు ముందుకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో చండూరు మండల కేంద్రంలోని బంగారిగడ్డ గ్రామంలో చండూరు పట్టణానికి రైస్ మిల్లు వ్యాపారి నాగిళ్ల వెంకటయ్య బుధవారం రోజున బంగారిగడ్డలో ఉన్న తన సాయి వెంకటేశ్వర రైస్ మిల్లు నందు అయ్యప్ప మాలధారణ చేసిన స్వాములకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. అయ్యప్పకు నైవేద్యం పెట్టి, హారతులు ఇచ్చి మాలధారణ చేసిన అయ్యప్ప స్వాములకు బిక్షను(అన్న ప్రసాదం) ప్రారంభించారు. ఈ అయ్యప్ప బిక్షను(అన్న ప్రసాదం) ఏర్పాటుచేసిన నాగిళ్ల వెంకటయ్య కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలని అక్కడికి వచ్చిన అయ్యప్ప మాలధారణ స్వాములు అందరూ అన్నదాన ప్రభువే శరణం అయ్యప్ప అన్నదాత సుఖీభవ అని ఆశీర్వదించారు.

## ఎన్నికల ఖర్చు నిర్వహణ పై అవగాహన సదస్సు



**హుజూర్ నగర్, డిసెంబర్ 10 (జనంసాక్షి):** గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డ్ మెంబర్ ఎన్నికల ఖర్చు నిర్వహణ పై అవగాహన సదస్సు కార్యక్రమం హుజూర్ నగర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి దేవిరెడ్డి సుమంత్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. బుధవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీవో శ్రీనివాసులు , ఎన్నికల అధికారి చందా శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. విధుల పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నాగేందర్, టిఓటి ఆర్. శ్రీనివాస్, సూపరింటెండెంట్ జోగు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను నిర్మూలించాలి

### మహిళలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎయిడ్ సంస్థ కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ వగ్గు సోమన్న

**పెన్ పహాడ్, డిసెంబర్ 10 (జనంసాక్షి) :** బాల్యవివాహాలు నివారిద్దాం అని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ మండల కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ ఒగ్గు సోమన్న ఆధ్వర్యంలో వందరోజుల ప్రచార ఉద్యమం మండల పరిధిలోని జల్మాలకుంట తండాలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు జరిపించట చట్ట చట్టరీత్యా నేరం, బాల్యవివాహాలు జరిపితే ముందస్తు సమాచారం తెలిస్తే వెంటనే 1098కి సమాచారం అందించాలని కోరారు. అనంతరం బాల్య వివాహాల నిర్మూలన పై మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త బుజ్జమ్మ, మహిళలు పాల్గొన్నారు...



# కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేస్తే కఠిన చర్యలు

## మండల అధ్యక్షులు : చక్కర వీరారెడ్డి



**హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 10 (జనంసాక్షి):**
కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చక్కర వీరారెడ్డి అన్నారు. మండలంలోని గోపాలపురంలో గ్రామ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే వారిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సస్పెండ్ చేశారు. బుధవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఆలాగే పార్టిలో ఉండి పార్టీకి ద్రోహం చేసిన, కోవర్టులుగా పనిచేసిన సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీకూరి అంజయ్య, మాజీ సర్పంచ్ శాసనాల నాగ సైదయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యంగళరెడ్డి రాంచంద్రారెడ్డి, యంగళరెడ్డి రాంమోహన్ రెడ్డి, ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య, కాల్వ రంగయ్య, కాల్వ పెద్ద వెంకటేశ్వరావు, బురుగడ్డ పిఎసిఎస్ డైరెక్టర్ షేక్ బందెల్లి, మాసంపల్లి సైదులు, చీకూరి మల్లిఖార్జున్, వెలిశెట్టి ఆంజనేయులు, శ్రీ అభయ ఆంజనేయ దేవాలయ మాజీ చైర్మన్ చీకూరి రామయ్య, యర్రబోలు అనిల్, చీకూరి గోవిందరావు, నందిగామ సుందరయ్య, రెమిడాల నర్సింహారావు, షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో స్వార్థాలకు లోనుకాక ప్రజాహితాన్ని నిలబెట్టాలి

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పట్టణ కార్యదర్శి పగడాల శివ



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 10(జనం సాక్షి):**
మద్యానికి, డబ్బులకు లోనవ్వకుండా గ్రామ అభివృద్ధికి నిజమైన సేవ చేయగల సరైన అభ్యర్థిని పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఎంచుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పట్టణ కార్యదర్శి పగడాల శివ పిలుపు నిచ్చారు. ప్రజాస్వామ్యానికి ఎన్నికలు పునాది అని పేర్కొంటూ, ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. గ్రామ సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, పారదర్శక పాలనకు ప్రాధాన్యం ఇచ్చే అభ్యర్థులకే మద్దతు ఇవ్వాలని తెలిపారు.

# జోరు అందుకున్న ప్రచారం



**చంద్రుగొండ, డిసెంబర్ 10(జనంసాక్షి):**
చంద్రుగొండ మండలం లోని పోకలగూడెం వెంకటాయ తండాలో అభ్యర్థులు తమ ప్రచారంలో జోరు పెంచారు. పోకల గూడెంలో సర్పంచ్ అభ్యర్థి ఇస్లావత్, వెంకటాయ తండాలో సర్పంచ్ అభ్యర్థి మాలోత్ పద్మ బుధవారం తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. పోకల గూడెంలో ఇస్లావత్ సాయిరాం అభ్యర్థులను ఉంగరం గుర్తుపై ఓటు వేసి ప్రచారం చేస్తుండగా, వెంకటాయ తండాలో కాంగ్రెస్ బలపరిచిన మాలోత్ పద్మ బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థులను కోరుతూ తాము చేయబోయే గ్రామాల అభివృద్ధి ఎలా చేయనున్నారో తెలుపుతూ ప్రచారం కొనసాగిస్తున్నారు.

# ఎంకేఆర్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

## విద్యార్థులను ప్రోత్సహించడం, వారి పనితీరును మెరుగుపరచడం గ్రాడ్యుయేషన్ డే ముఖ్య ఉద్దేశం





**దేవరకొండ, డిసెంబర్ 10 (జనంసాక్షి)**
విధంగా విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని చిన్ననాటి నుంచి పెంపొందింప చేయడానికి ఇలాంటి గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాలు ఎంతో దోహద పడతాయని ఎం కే ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమావత్ రవి అన్నారు. బుధవారం కళాశాలలో 11వ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ నల్గొండ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ విశిష్ట అతిధి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ, నల్గొండ జి డాక్టర్ డా.జి. ఉపేందర్ రెడ్డి. వివిధ సబ్జెక్టులలో వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా విద్యార్థులకు బంగారు పథకాలు మరియు సర్టిఫికెట్లను అందజేశారు. విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికి తీసి వారి భవిష్యత్తుకు ఉపాధ్యాయులు బాటలు వేయాలని ఆకాంక్షిస్తూ, పట్టాలు పొందిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# నిజాయితీ అభివృద్ధికి ఓటు వేయండి

## సర్పంచ్ అభ్యర్థి పసునూరి యుగేందర్ రెడ్డి



**కొండమల్లేపల్లి, డిసెంబర్ 10 (జనంసాక్షి):**
గ్రామాల అభివృద్దే దేశాభివృద్ధి గ్రామాలలో మౌలిక వసతులు కల్పన, అభివృద్ధి జరిగినప్పుడే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గ్రామాల అభివృద్దే పరమావధిగా పనిచేస్తుంది. గడిచిన రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి కొండమల్లేపల్లి సర్పంచుగా మీ అమూల్యమైన ఓటును టీవీ రిమోట్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కొండమల్లేపల్లి సర్పంచ్ అభ్యర్థి పసునూరి యుగేందర్ రెడ్డి బుధవారం తమ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి 7 8 9 వార్డులలో విస్తృత ప్రచారం నిర్వహించారు. దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఆశీస్సులతో కొండమల్లేపల్లి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ సమయం ఇంకా మూడేళ్లు ఉన్నందున గ్రామంలో ఉన్న ప్రజల అన్ని సమస్యలు పరిష్కరిస్తానన్నారు. సమస్యల పరిష్కారం, అభివృద్ధి, సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అని అన్నారు. కొండమల్లేపల్లి పట్టణాన్ని మోడల్ సిటీగా తీర్చిదిద్దుతానని ప్రజలందరూ సర్పంచుగా అవకాశం ఇస్తే కొండమల్లేపల్లి గ్రామంలో ఉన్న పేదరికం, విద్య, ఆరోగ్య సంరక్షణ, మౌలిక సదుపాయాలు, వ్యవసాయ సంబంధిత సమస్యలు, పరిమిత ఉపాధి అవకాశాలు, నీటి సరఫరా, పారిశుద్ధ్య సమస్యలు రాకుండా ప్రజాసేవకుడిగా నిస్వార్థంగా సేవలు అందిస్తానన్నారు. గ్రామ ప్రజలందరూ మీ విలువైన ఓటును టీవీ రిమోట్ గుర్తుపై వేసి అఖండ విజయం అందించాలని ఓటర్లను వేడుకున్నారు. వారివెంట వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు యువత కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# భయపెట్టి నేరాంగీకారం చేయించడం నేరం

## జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్



**హుజూర్ నగర్, డిసెంబర్ 10 (జనంసాక్షి):**
భయపెట్టి బెదిరించి నేరాన్ని అంగీకరింపజేయడం చట్ట ప్రకారం నేరమని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ తెలిపారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణంలోని గ్రీన్ ఉడ్ పాఠశాలలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 నుండి 32 వరకు పౌరులకు ప్రాథమిక హక్కులు లభించాయని వాటికి విఘాతం కలిగించటం శిక్షార్హమన్నారు. జాతి, మత, లింగ వివక్ష లేకుండా ప్రతి ఒక్కరికి సమాన హక్కులు రాజ్యాంగ ద్వారా కల్పించబడ్డాయన్నారు. పౌరులకు లభించిన ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినట్లయితే ఆర్టికల్ 226 ద్వారా రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని, ఆర్టికల్ 32 ద్వారా భారత దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి తగిన న్యాయం పొందవచ్చును అన్నారు. 6 నుండి 14 సంవత్సరాల వయసు గల బాల బాలికలందరికీ నిర్బంధ విద్య రాజ్యాంగం ద్వారా లభించిందని, చట్టం ముందు అందరూ సమానులే అని చట్టం ఏ ఒక్కరికి చుట్టం కాదని రాజ్యాంగం ద్వారా స్పష్ట పరచడమైనది అన్నారు. పౌరులందరికీ స్వేఛ్, సమాన హక్కులు ప్రసాదింప చేయబడినప్పటికీ సహేతుకమైన కారణాల చేత కొన్ని సందరాశేలో ఆంక్షలు విధించడం కూడా జరుగుతుందని అది రాజ్యాంగం ద్వారా సమర్ధనీయమేనన్నారు. పౌరులందరికీ సమాన హక్కులు కల్పించినప్పటికీ మహిళల, బాలికల హక్కుల పరిరక్షణ కొరకు వారికి కొన్ని ప్రత్యేక చట్టాలు చేయబడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, కుక్కడపు సైదులు, ఏజీపీ సురేష్ కుమార్, న్యాయవాదులు ఎంఎస్ రాఘవరావు, కుక్కడపు బాలకృష?, నారాయణరెడ్డి, సైదా హుస్సేన్, శంకర్ నాయక్, శ్రీను నాయక్, ఉదారి యాదగిరి, బుడిగ నరేష్, సంధ్యారాణి, పిన్నపురెడ్డి వెంకట్ రెడ్డి, చైర్మన్ లూర్తు మర్రెడ్డి, ప్రిన్సిపాల్ రాజారెడ్డి, కోర్టు సూపరింటెండెంట్ సైదా నాయక్, మండల న్యాయ సేవా అధికార సంస్థ సిబ్బంది అనిత, సుశీల, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# 20న టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా మహాసభ

- జిల్లా కమిటీ, ఆహ్వానితుల సమావేశంలో నిర్ణయం
- విజయవంతం చేయాల్సిందిగా జర్నలిస్టులకు పిలుపు
- అక్రిడిటేషన్, ఇండ్లస్థలాల పాలసీ వెంటనే ప్రకటించాలి
- మామిడి సోమయ్యకు టీడబ్ల్యూజేఎఫ్ కు సంబంధం లేదు
- ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్, శ్రీనివాసరెడ్డి, ఖదీర్



ఖమ్మం టౌన్ (జనంసాక్షి): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా మహాసభలు ఈ నెల 20న ఖమ్మంలో నిర్వహించనున్నట్లు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్, జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసరెడ్డి, స్టేట్ అడ్ హక్ కమిటీ సభ్యులు సయ్యద్ ఖదీర్ వెల్లడించారు. యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఖమ్మంలోని మంచికంటి ఫంక్షన్ హాల్ లో బుధవారం ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ, ఆహ్వానితుల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. జిల్లాకు చెందిన జర్నలిస్టులతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ పార్టీల నాయకులు, ఆయా రంగాల ప్రముఖులు, ఫెడరేషన్ రాష్ట్ర నాయకులను ఈ మహాసభలకు ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు. జర్నలిస్టు మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్త అక్రిడిటేషన్ పాలసీని వెంటనే ప్రకటించి, కొత్త కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులు ఎవ్వరికీ అన్యాయం జరగకుండా చూడాలన్నారు. ప్రత్యేక పాలసీ ద్వారా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు హెల్త్ పాలసీ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. మహిళా జర్నలిస్టులకు రాత్రి వేళల్లో ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్టు సంఘాలను రద్దు చేస్తూ కేంద్రం తెచ్చిన లేబర్ కోడ్ ను రాష్ట్రంలో అమలు కాకుండా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**జర్నలిస్టుల గందరగోళ పరిచేలా సోమయ్య ప్రకటనలు**

మామిడి సోమయ్యకు టీడబ్ల్యూజేఎఫ్ కు ఎలాంటి సంబంధం లేదని రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ స్పష్టం చేశారు. సంఘం వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన సోమయ్యను సంఘం నుంచి శాశ్వతంగా తొలగిస్తూ రాష్ట్ర కార్యవర్గం, జనరల్ బాడీ తీర్మానం చేసిందని గుర్తు చేశారు. ఉనికి కోసమే ఆయన జిల్లాల్లో తిరుగుతూ జర్నలిస్టులను గందరగోళపరుస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు జక్కంపూడి కృష్ణ, కోటి శివారెడ్డి, దువ్వా సాగర్, కూరాకుల గోపీ, మానుకొండ రవికిరణ్, ఆవుల శ్రీనివాస్, షేక్ జానీపాషా, కొత్త యాకేష్, మధుశ్రీ, దేవేందర్, కరుణాకర్ రెడ్డి, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# లింగంపల్లిలో కాంగ్రెస్ నేతల దాడిలో బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త మృతి

**రాళ్లు కర్రలతో దాడులకు దిగిన వైనం**

**మరో 15 మందికి తీవ్ర గాయాలు, ఆస్పత్రికి తరలింపు**





నూతనకల్ డిసెంబర్ 10 (జనంసాక్షి) బిఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ కార్యకర్తలు కర్రలు రాళ్లతో దాడి చేయడంతో బిఆర్ఎస్ కార్యకర్త ఉప్పుల మల్లయ్య( 55) మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది, స్థానిక సర్పంచ్ ఎన్నికలలో భాగంగా మృతుడు యొక్క కోడలు టిఆర్ఎస్ పార్టీ తరఫున వార్డు మెంబర్గా పోటీ చేస్తుంది, కాగా బుధవారం సాయంత్రం ఐదు గంటలకు ప్రచారం ముగిసింది, దీంతో రాత్రి తమ పార్టీ కి చెందిన కార్యకర్తలకు డబ్బులు మద్యం పంపిణీ చేసి ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఒకరిపై ఒకరు ఆరోపించుకున్నారు, ఈ క్రమంలో ఇరు పార్టీలకు చెందిన నాయకులు ఒకరిపై ఒకరు ఆరో పణలు , ప్రతి ఆరోప ణలు చేసుకుంటూ తోపులాటలకు దిగారు, ఇరు పార్టీలకు చెందిన నాయకులు వాగ్వాదం చేసుకుంటూ దాడులకు దిగారు, దీంతో కాంగ్రెస్ కార్యకర్తలు రాళ్ళ కర్రలతో బిఆర్ఎస్ కార్యకర్తలపై దాడులకు దిగడంతో బిఆర్ఎస్ కార్యకర్త ఉప్పుల మల్లయ్య తలపై కర్రలు, రాళ్ళు, ఆయుధాలతో దాడి చేశారు తల పై తగలడంతో తీవ్ర గాయాలే రక్తస్రావం జరిగింది, దీంతో అతడిని హైదరాబాద్ ఆస్పత్రికి తరలిస్తుండగా చనిపోయారు, ఈ దాడుల్లో బిఆర్ఎస్ పార్టీకి చెందిన మండల పార్టీ అధ్యక్షుడు మల్లయ్య తో పాటు మరో 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి ప్రస్తుతం వీరు సూర్యాపేట ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు, మృతుడికి భార్య ఒక కూతురు కుమారుడు ఉన్నారు, విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గ్రామాన్ని తమ ఆధీనంలోకి తీసుకొని ఎలాంటి హింసాత్మక సంఘటనలు జరగకుండా పహారా కాస్తున్నారు.

# ఎం.వీ.పాలెం గ్రామాభివృద్ధే నా ధ్యేయం

- అన్ని ప్రాంతాల్లో -మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా..
- విద్య, వైద్య సదుపాయాలను మెరుగుపరుస్తా ..
- సకల జనుల సహకారంతో గ్రామాన్ని ముందుకు నడిపిస్తా..
- మాస్ లైన్ ప్రజాపంథా సర్పంచ్ అభ్యర్థి గుర్రం అచ్చయ్య..



ఖమ్మంరూరల్, డిసెంబర్ 10 (జనంసాక్షి): మరో మూడు రోజుల్లో జరుగబోతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తనను ఎం.వీ. పాలెం సర్పంచ్ గా అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని సీపీఐ ఎమ్.ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా అభ్యర్థి గుర్రం అచ్చయ్య అన్నారు.సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఆయన జనం సాక్షి తో మాట్లాడుతూ..గ్రామంలో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధికి తమ పార్టీయే కీలకమని వ్యాఖ్యానించారు..పెండింగ్లో ఉన్న సీసీ రోడ్లు,ఇంటర్ మీడియట్ కళాశాలను, డ్రైనేజీ పనులను పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలోని వున్నా ప్రభుత్వ బడులపై ప్రత్యేక దృష్టి తో అభివృద్ధే ధ్యేయం గా పని చేస్తానని అన్నారు.అలాగే యువత, నిరుద్యోగులు,విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వివిధ ప్రవేశ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను లైబ్రరీలో అందుబాటులో ఉంచి విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడతానని పేర్కొన్నారు.గ్రామ పాఠశాలకు ప్రాధాన్యం ఇస్తామని, విద్యార్థులు అధిక సంఖ్యలో చదువుకోవడానికి అనువైన వాతావరణం కల్పించి నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతో పాటు వివిధ దాతల సహకారంతో గ్రామాభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.గతంలో సర్పంచ్గా పనిచేసిన సమయంలో గ్రామాభివృద్ధిని ఎలా చేసానో మన గ్రామంలో ఉన్న ప్రజలందరికీ తెలుసని,ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలలోని నూతనంగా గదులను కట్టించి విద్యార్థులకు అందించడం ఎలాంటి ఇబ్బంది లేకుండా చదువులు చెప్పించిన ఘనత నాదేనని అన్నారు.అదేవిధంగా ఖమ్మం రూరల్ మండల కేంద్రంలో ఉండవలసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (హాస్పిటల్ ) ఆనాడు ఎంతోమంది నాయకులు హాస్పిటల్ ప్రారంభం కాకుండా అడ్డుకున్న నాకున్న పరిచయాలతో అప్పటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని ప్రత్యేకంగా కలసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మన గ్రామంలో ప్రారంభించి ప్రతిరోజు వైద్యులు అందుబాటులో వుండే విధంగా చేసానని పేర్కొన్నారు.ప్రజలు వర్షాకాలంలో త్రాగునీరు కలుషితమై అనారోగ్యాలకు గురవుతున్న సమయంలో గ్రామం లోని దాత చావా యాదయ్య సహాయం తో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి 20 లీటర్ల క్యాన్ కేవలం 2 రూపాయలకే గ్రామ ప్రజలకు అందించడం జరిగిందని,నేటి వరకు కూడా గ్రామ ప్రజలకు మినరల్ త్రాగు నీరుని 2 రూపాయలకే ఇస్తున్నామని అన్నారు.ప్రత్యేక కార్యాచరణ తో గ్రామం అభివృద్ధికి, డ్రైనేజీలు, సీసీ రోడ్ల ఏర్పాటు కోసం ఎన్నో చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు.విద్య వంతుడైనా నన్ను మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని గ్రామ ప్రజలను గుర్రం అచ్చయ్య విజ్ఞప్తి చేశారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలకు విస్తృత ఏర్పాట్లు

భద్రాచలం డిసెంబర్ 10 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో విస్తృత ఏర్పాట్లు చేసినట్లు తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, మండల అభివృద్ధి అధికారి నారాయణ తెలిపినారు. భద్రాచలం గ్రామ పంచాయతీ పరిధిలో 60 కేంద్రాలు ఉన్నట్లు, 10 లొకేషనలలో ఎన్నికలు జరుగనున్నట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండ పోలీస్ శాఖ బందోబస్త్ ఏర్పాట్లు చేశారు, అన్ని రాజకీయ పక్షాల ప్రతినిధులు ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎమ్మార్వో దనియాల వెంకటేశ్వర్లు, ఎండిఓ నారాయణ లు కోరారు.

# కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామా లు సమగ్ర అభివృద్ధి

**మాజీ సర్పంచ్ కటికనేని వెంకటేశ్వరరావు**

కనగల్, డిసెంబర్ 10 (జనంసాక్షి) : గ్రామాలు సమగ్ర అభివృద్ధి చెందాలంటే కేవలం కాంగ్రెస్ ప్రభుత్వాని కి మాత్రమే సాధ్యపడుతుందని తురకపల్లి మాజీ సర్పంచ్ కటికనేని వెంకటేశ్వరరావు అన్నారు. తుర్కపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కటికనేని నలిని గెలిపించాలని కోరుతూ పార్టీ కార్యకర్తలతో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో నేను సర్పంచ్ గా ఉన్నప్పుడే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేయించుకోవడం జరిగిందని గుర్తు చేశా రు.ప్రతి వీధిలో మురికి కాలువల నిర్మాణం, రైతుల సౌకర్యార్థం వ్యవసాయ పొలాలకు మట్టిరోడ్ల నిర్మాణం, ప్రతి స్తంభానికి వీధిలైట్ల ఏర్పాటు, సిసి రోడ్లను నిర్మించుకోవడం జరిగిందని తెలిపారు. తురకపల్లి గ్రామ ప్రజలు కటికనేని నళిని సర్పంచిగా పోటీ చేస్తున్నందున ఆమెని ఆశీర్వదించి ఓట్లు వేసిభారీ మెజార్టీతో గెలిపించటం తో పాటు, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించి గ్రామ సమగ్ర అభివృద్ధికి సహకరించాలని ప్రతి ఓటరు నుపేరుపేరునా అభ్యర్థించారు. ఆయన వెంట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కట్టెబోయిన పవన్ కళ్యాణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, యువకులు ఉన్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

రామన్నపేట,డిసెంబర్ 10 (జనంసాక్షి): మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి రామ్ శివకుమార్ సునీత దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కందిమల్ల గోపాల్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయనను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేముల వీరేశం



కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అభ్యర్థి విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ ముత్యాల సుజాత, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల తర్వాత రోజు సిబ్బందికి ఓడి ఇవ్వాలి

- ఎన్నికల సిబ్బందికి అన్ని మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రానికి రవాణా సౌకర్యం కల్పించాలి
- టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్



**టేకులపల్లి,డిసెంబర్ 10(జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల విధులలో పాల్గొంటున్న సిబ్బందికి ఎన్నికల తర్వాత రోజు ఓడి సౌకర్యం కల్పించాలని,అన్ని మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రానికి తిరుగు ప్రయాణానికి రవాణా సౌకర్యం కల్పించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ అధికారులను కోరారు.ఈనెల 10,11వ తేదీలలో మొదటి విడత అదేవిధంగా 13,14వ తేదీలలో రెండవ విడత 16,17వ తేదీలో మూడో విడత ఎన్నికలు జరుగుతున్న సందర్భంలో అనేకమంది ఉపాధ్యాయులకు,సిబ్బందికి రెండు లేదా మూడు విడతలలో విధులు నిర్వహించ వలసి ఉన్నది.ప్రతి విడతకు మధ్యలో ఒకరోజు పని దినం ఉండడంతో సిబ్బంది తప్పకుండా విధులకు హాజర వలసి ఉన్నది.సుదూర మండలా లలో విధులు నిర్వహించి ఎలక్షన్ మెటీరియల్ మొత్తం రిసెప్షన్ సెంటర్లో అప్పగించేసరికి రాత్రి చాలా ఆలస్యం అవుతుంది.అదే సందర్భంలో వివిధ మండలాల నుండి వారు పని చేసే కార్యాలయ ప్రదేశాలకు చేరుకోవడానికి రాత్రివేళలో రవాణా సౌకర్యాలు ఉండక సకాలంలో కార్యాలయ విధులకు హాజరగు టకు ఇబ్బందులు ఎదుర్కోవలసి ఉంటుంది.విడత విడతకు మధ్యలో ఒకరోజు కార్యాలయ విధులకు హాజరవలసి ఉండడంతో సకాలంలో విధులకు చేరుకోక ఎఫ్.ఆర్.ఎస్ లో హాజరు ఆలస్యమైన ఇబ్బంది ఎదుర్కోవాల్సి ఉంటుంది.కొంతమంది సిబ్బంది అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడు తున్నందున వెంట వెంటనే మొదటి విడత, రెం డవ విడత, మూడవ విడత విధులకు హాజరయ్యే సందర్భంలో అనారోగ్య సమస్యలు ఎదురై ఇబ్బందులు ఎదుర్కోవలసి ఉంటుంది. ఎన్నికల విధులలో పాల్గొంటున్న సిబ్బందికి ఎన్నికల తదుపరి రోజు 12,15,18 వ తేదీల్లో ఓడి సౌకర్యం కల్పించవలసిన అవసరం ఉంది. జిల్లా లో అనేక మంది ఉపాధ్యాయులకు రెండు విడత లలో ఎన్నికల విధులు వచ్చి ఉన్నవి.కొంతమంది ఉపాధ్యా యులకు కనీసం ఒక విడత కూడా ఎన్నికల విధుల ఉత్తర్వులు రాలేదు. ఎన్నికల విధుల ఆర్డర్లు వచ్చిన వారికే వస్తున్నాయి తప్ప అనేక మందికి ఎన్నికల విధులు ఉత్తర్వులు రాలేదు. కావున మూడో విడత ఎన్నికల విధులు కేటాయించే టప్పుడు రెండు విడతలలో ఎన్నికల విధుల ఉత్తర్వులు రానివారికి కేటాయించవలసి అవసరం ఉన్నదని అధికారులను కోరారు. అదేవిధంగా ఎన్నికల మెటీరియల్స్ మొత్తం రిసెప్షన్ సెంటర్లో అందజేసేసరికి రాత్రి చాలా సమయం అయ్యే అవకాశం ఉన్నందున అన్ని మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రానికి రవాణా సౌకర్యం కల్పించాలని ఎన్నికల అధికారులను కోరారు.



# ముమ్మరంగా చెరువు కట్ట మరమ్మతు పనులు

**నేరేడుచర్ల (జనంసాక్షి ):** చెరువులో పునరుద్ధరణ పనులలో భాగంగా మున్సిపల్ పరిధిలోని పాత నేరేడుచర్ల ఊర చెరువు తోపాటు నర్సాయిగూడెం లోని సొసైటీ కుంట పునరుద్ధరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రభుత్వ నిధులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో పాత నేరేడుచర్ల ఊర చెరువు పనులు జరుగుతుండగా , మున్సిపల్ నిధులతో నరసయ్య గూడెంలోని కుంట వ్యవసాయ పొలాలకు వెళ్లే కట్ట మార్గం చెట్లతో నిండి ఉండడంతో జెసిబి సహాయంతో చెట్ల తొలగింపులతో పాటు రోడ్డు మర్మతులను పనులు జరుగుతున్నాయి. బుధవారం నర్సాయిగూడెంలో జరుగుతున్న పనులను మత్స్య సహకార సంఘం చైర్మన్ పేరబోయిన వీరయ్య తో కలిసి మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి పర్యవేక్షించారు.



## జాతీయ స్థాయిలో ఉపకార వేతనాలకు

# ఎంపికైన విద్యార్థులు

**కోదాడ, (జనంసాక్షి):** భారత తపాలా శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ స్పర్శ్ యోజన ఫిలాటలీ ఉపకార వేతనాలకు కోదాడ తేజ విద్యాలయకు చెందిన 7 ఏడు మంది విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఉస్తేల రమాదేవి తెలిపారు. భారత తపాలా శాఖ దేశవ్యాప్తంగా సెప్టెంబర్ మరియు అక్టోబర్ నెలల్లో ఉపకార వేతనాల కోసం దీన్ దయాళ్ స్పర్శ్ యోజన ఫిలాటలీ పోటీలు నిర్వహించారు. భారతీయ తపాలా శాఖ పాఠశాల స్థాయి విద్యార్థులకు స్టాంపుల సేకరణను అభిరుచిగా మలుస్తూ దేశ సంస్కృతిని, కళలను, క్రీడలను, భౌగోళికంగా గుర్తింపు పొందిన ఉత్తమ ఉత్పత్తులను , చారిత్రాత్మక కట్టడాలను పరిచయం చేయడంలో భాగంగా ఈ పోటీలను నిర్వహించారు. సెప్టెంబరు నెలలో భారతీయ తపాలా శాఖ ఆధ్వర్యంలో స్టాంపులు , ఫిలాటలీ మీద 50 మార్కులకు రాత పరీక్షను సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించారు. దీనిలో అర్హత సాధించిన 36 మంది విద్యార్థులకు స్టాంపుల సేకరణ మీద ప్రాజెక్టు పని పోటీ నిర్వహించారు. ఈ విధానంలో నిర్వహించిన ఫిలాటలీ ప్రిలిమినరీ , ప్రాజెక్టు పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు భారతీయ తపాలా శాఖ వారు 6,000 రూపాయల ఉపకార వేతనం అందిస్తుంది.తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పోటీల ద్వారా 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు 40 మంది ఎంపిక చేయగా తేజ విద్యాలయ , కోదాడ విద్యార్థులు ఏడుగురు ఉపకార వేతనాలు పొందడం గర్వకారణమని ప్రిన్సిపాల్ ఉస్తేల రమాదేవి తెలిపారు. 6వ తరగతి నుంచి మామిడి శ్రీపాద వల్లభ, 7వ తరగతి నుంచి సామ వెంకట శ్లోక, షేక్ కైఫీ శుభహన్, కర్నాటి మిథున్ చక్రవర్తి 8వ తరగతి నుంచి ఎసిరెడ్డి భాగ్యశ్రీ , అఖిలేష్ , కర్నాటి శ్రీకర్ చక్రవర్తి లు ఈ పోటీల్లో విజేతలుగా నిలిచి 6,000/- ఉపకార వేతనంతో అర్హత సాధించారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఉస్తేల రమాదేవి , ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినందించారు.

# స్వేచ్ఛాయుత జీవనానికి మానవ హక్కుల మూలం



**కోదాడ,(జనంసాక్షి)** కె .ఆర్. ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల కోదాడలో ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ వేడుకలను జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల చైతన్య సదస్సులో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్,తెలుగు లెక్చరర్ వేముల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ, మానవ హక్కుల గురించి తెలుసుకొని, వాటిని పరిరక్షించడం మన అందరి బాధ్యత అని, ఈ హక్కులకు భంగం కలిగినప్పుడు ప్రతి ఒక్కరూ స్పందించాలని, మానవ హక్కులు జాతి, కుల, మత, వర?, వర్గ, లింగ భేదాలకు అతీతంగా రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి కల్పించబడ్డాయని ఆయన అన్నారు. మానవ హక్కుల వలన ప్రతి పౌరుడు స్వేచ్ఛగా జీవించడానికి అవకాశం ఉందన్నారు. వివక్ష లేనటువంటి ఈ హక్కులు హింస, క్రూరత్వం లేకుండా జీవించడం, భావ ప్రకటనను కలిగి ఉండడం, మన హక్కులను మనం అనుభవిస్తూ, ఇతర హక్కులకు భంగం కలిగించకుండా ప్రతి ఒక్కరు జీవించాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులు మానవ హక్కులను స్వేచ్ఛగా అనుభవిస్తూ, ఎలాంటి ఒత్తిడిలకు గురికాకుండా సమాజంలోని వారికి తెలియజెప్పాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు మానవ హక్కులు - సమాజ స్వేఛ్ఛే అనే అంశంపై వ్యాసరచన పోటీ, అదేవిధంగా మానవ హక్కులు అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది.ప్రారంభ ఉపన్యాసాన్ని కళాశాల లైబ్రేరియన్ గుర్రం నాగరాజు చేయగా,ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి. యాదగిరి, జి. రవి కిరణ్, ఎస్. గోపికృష?, ఈ. నరసింహారెడ్డి, ఎస్. కె .ముస్తఫా, తిరుపతయ్య, ఎస్. కె ఆరిఫ్, డి. ఎస్.రావు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే గ్రామ సేవకురాలిగా పనిచేస్తా

## డి నాగారం బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి కొత్త శిరీష ధనరాజ్ గౌడ్



**చౌటుప్పల్ డిసెంబర్ 10(జనం సాక్షి)** ఒక్కసారి గ్రామంలో గ్రామ ప్రజలు కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి అవకాశం ఇస్తే గ్రామ సేవకురాలిగా పనిచేస్తూ గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తానని చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో బిజెపి బలపరిచిన భీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి కొత్త శిరీష ధనరాజ్ గౌడ్ అన్నారు.బుధవారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఆమె కత్తెర గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని ఆ పార్టీ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో మహిళలకు 2500 రూపాయలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. వృద్ధాప్య పెన్షన్లు 4000 రూపాయలు ఇస్తామని చెప్పి ఎక్కడ ఇచ్చింది లేదన్నారు. నిరుద్యోగ భృతి ఊసే లేదన్నారు. ఇక గ్రామపంచాయతీలకు అభివృద్ధి ఎక్కడ ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ మాటలు నమ్మొద్దు ప్రజలు మోసపోవద్దని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉన్న పరిస్థితులు నేడు అసలు కనిపించడం లేదని గ్రామాలలో ఉండే ప్రజలే ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా గ్రామంలో ప్రజలు ఆలోచించి గ్రామాలను అభివృద్ధి చేసే వారిని ఎన్నుకోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి కేవలం భీఆర్ఎస్ తోనే సాధ్యమని అన్నారు.సర్పంచ్ గా ఒక్కసారి అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంతో పాటు గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ అందరి సహకారంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. కత్తెర గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో వారితో పాటు గట్టు రవి, సుంకరి శ్రీను, దేశట్ల మహేష్, దేశట్ల చైతన్య, సిలువేరు రమేష్,పులిగిల్ల శ్రీనివాస్ చారి, సుంకరి హరినాథ్, ముడుగుల శంభయ్య, ఏనుగు నవ్య, మమత, పాక రఘు, పందుల భరత్, పందుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి

## మండల సర్పంచ్ అభ్యర్థులు వార్డ్ అభ్యర్థులు లకు అవగాహన కల్పించిన డిఎస్పి అబ్దుల్ రెహామాన్




**అన్నపురెడ్డిపల్లి డిసెంబర్ 9 (జనంసాక్షి)**
అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో రైతు వేదికలో సమావేశంలో గామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఎస్పి అబ్దుల్ రెహమాన్, ఎంపీడీవో, ఎలక్షన్ కమిషనర్, ఆధ్వర్యంలో మంగళవారం గ్రామపంచాయతీ ఎన్నికలపై మండల పరిధిలో గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులకు వార్డ్ నెంబర్లు తో సమావేశం నిర్వహించారు. ఓటు హక్కు చాలా విలువైనదని ప్రలోభాలకు ఒత్తిడిలకు లోడు కాకుండా ప్రజలు స్వఛరేదంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల నిబంధన మేరకు ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రచారాల నిర్వహించుకోవాలని కోరారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో నిబంధనల మేరకు రూ. 30 వేల కు మించి నగదు ను వెంట తీసుకురాకూడదని, ప్రచార సందరరేగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు వ్యక్తిగత విమర్శలు అభ్యర్థులు చేయరాదని అన్నారు. పోలింగ్ సమయంలో పోలింగ్ బూత్ ప్రాంతాలలో ఎటువంటి ప్రచారాలు నిర్వహించరాదని సూచించారు. పోలింగ్ ప్రక్రియ అనంతరం ఓట్ల లెక్కింపును నిర్వహించి ఫలితాలను ప్రకటించిన తర్వాత గెలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదని తెలిపారు. శాంతియుత వాతావరణాన్ని అమలు చేస్తూ ఎన్నికలు విజయవంతం అయ్యేలా రాజకీయ పక్షాలు పోటీ చేస్తున్న అభ్యర్థులు వ్యవహరించాలని ఇందుకోసం అది, కారులు పోలీసు యంత్రాంగం చేపడుతున్న చర్యలకు అందరూ సహకరించాలని డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విజయ సింహారెడ్డి, మరియు, జూలూరుపాడు సిఐ, ఎంపీడీవో, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఎన్నికల సామాగ్రి, సిబ్బంది

**తుంగతుర్తి డిసెంబర్ 10 (జనంసాక్షి):** స్థానిక సంస్థల కు జరిగే మొదటి విడత ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గురువారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరగనున్నది. ఇందులో భాగంగా తుంగతుర్తి మండలంలో మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా గ్రామాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల స్టేషనరీ వారికి కేటాయించిన వాహనాల్లో బుధవారం సాయంత్రం చేరాయి. మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సెక్టోరియల్ అధికారులు పోలింగ్ కేంద్రా లకు ఎన్నికల సామాగ్రిని చేర్చారు. 24 గ్రామపంచాయతీ లలో 218 బూతులు ఏర్పాటు చేయగా ఆరు రూట్లలో ఐదు జోనల్ ఆఫీసర్లు, ఐదుగురు రూట్ ఆఫీసర్లు,260 మంది పిఓ లు, 338 మంది ఓపివో లు, పోలీస్ సిబ్బంది తో పాటు 20 బస్సులు ఆరు తుఫాన్లు కేటాయించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించినట్లు ఓటర్లు రాజకీయ పార్టీలు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని పోలీస్ అధికారులు ప్రజలను కోరారు.



## సీపీఐ ఏం ఎల్ ప్రజాపంధా అభ్యర్థులను గెలిపించండి

**గుండాల, డిసెంబరు 10(జనంసాక్షి)**
బీసర్పంచ్ ఎన్నికల్లో సిపిఐ ఎంఎల్ ప్రజాపంధా సర్పంచ్ అభ్యర్థులు గుండాల పంచాయతీ ఈసం శ్రీను (శంకరన్న) ,ముత్తాపురం పంచాయతీ అభ్యర్థి పూనేం రమాదేవి(రోజా), లింగగూడెం పంచాయతీ అభ్యర్థి కల్తి ప్రశాంత్ లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంధా జిల్లా నాయకులు చంద్ర అరుణ ,మాచర్ల సత్యం కోరారు . ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ఈసం శ్రీను శంకరన్న మాట్లాడుతూ గతంలో పనిచేసిన పార్టీ ప్రజాప్రతినిధులు కామ్రేడ్ బాటన్న గుమ్మడి నరసయ్య గారి స్ఫూర్తితో నిజాయితీగా ప్రజా అభివృద్ధి కోసం పనిచేస్తానని వారన్నారు. కాలక్రమంగా రాజకీయాలు వ్యాపారాలుగా మారుతున్నాయని ఎన్నికల్లో ధన ప్రవాహం డబ్బు తొ పాటు అనేక ప్రలోభాలు శాసిస్తున్నాయని ఇటువంటి సందర్భంలో ప్రజల పక్షాన పోరాడే పార్టీలకు బాధితులకు అండగా నిలబడి కొట్లాడే ప్రజాపంథ పార్టీ అభ్యర్థులను ఆదరించాలని అత్యధిక మెజారిటీతో గెలిపించి తగు మద్దతును ఇవ్వాలని వారు మండల ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు . గుండాల మండలంలో అనేక ఇరిగేషన్ సమస్యలు ఉన్నాయని మండలంలో బస్టాండ్ ఏర్పాటు ఆసుపత్రిని ముప్పై పడకలుగా మార్చడం డయాలసిస్ సెంటర్ లైబ్రరీ వంటి ప్రధాన సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రజాపంథ గుండాల పంచాయితీ అభ్యర్థి కామ్రేడ్ ఈసం శ్రీను (శంకరన్న) ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పంచాయతీలలో సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డులలో పోటీలో ఉన్న ప్రజాపంథ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రజాపంధా అభ్యర్థులకు తెలుగుదేశం పార్టీ గుండాల మండల కమిటీ సంపూర్ణ మద్దతును తెలుపుతుంది అని టీడీపీ నేతలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డివిజన్ కార్యదర్శి శంకరన్న గుండాల మండల కార్యదర్శి కొమరం శాంతయ్య ,ఊకే బాబు ,తోలెం సాంబయ్య, ఇల్లందుల అప్పారావు, పూణేం లక్ష్మన్న ,ఇల్లందుల నరసింహులు ,ఈసం చంద్రన్న ,తెల్లం రాజు, జగన్ అరెం రాంబాయి ,నవ చైతన్య యూత్ నాయకులు ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ అభివృద్ధి నా ధ్యేయం - ప్రజాసేవే నా లక్ష్యం

### పెంట్లం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా నాగేంద్రబాబు సమగ్ర అభివృద్ధి హామీలు



**అన్నపురెడ్డిపల్లి డిసెంబర్ 10 (జనంసాక్షి):** పెంట్లం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ పదవికి ఎమ్మెల్యే ఆదినారాయణ ఆధ్వర్యంలో మడివి నాగేంద్రబాబు తన నామినేషన్‌ను దాఖలు చేశారు. గ్రామ అభివ ృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని పలు కీలక రంగాల్లో విస్త ృత ప్రణాళికలు రూపొందిం చినట్లు వెల్లడించారు. ప్రజల ఆదరణ లభిస్తే గ్రామాన్ని మండలంలో ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని ఆయన భరోసా వ్యక్తం చేశారు.

**నాగేంద్రబాబు మాట్లాడుతూ :**

"సర్పంచ్‌గా గెలిపిస్తే అసలు అభివ ృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తాను. గ్రామ పంచాయతీలో ప్రతి కుటుంబం, ప్రతి వాడ, ప్రతి సమస్యకు పరిష్కారం చూపడం నా కర్తవ్యం" అని తెలిపారు. గ్రామ మౌలిక వసతులపై ప్రత్యేక ద ృష్టి గ్రామంలో ఉన్న అవసరాలను ద ృష్టిలో పెట్టుకొని పలు మౌలిక వసతులను అభివ ృద్ధి చేసే ప్రణాళికను వివరించారు. ప్రతి వీధికి సీసీ రోడ్లు, గ్రామమంతా పక్కా డ్రైనేజీ వ్యవస్థ, కమ్యూనిటీ హాల్ నిర్మాణం, ప్రతి వీధికి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి గ్రామమంతా పూర్తి వెలుతూరు, అంగన్వాడీ భవనాల అప్‌గ్రేడేషన్, ప్రతి స్కూల్, అంగన్వాడీ, పి హెచ్ సి లకు ప్రహరీ గోడల నిర్మాణం ఇలాంటి కార్యక్రమంలో ముందు ఉంటానని మీలో ఒకరిలాగా అన్ని పనులు చేస్తానని నా యొక్క విన్నపం. పెంట్లం గ్రామపంచాయతీ మీ కాంగ్రెస్ అభ్యర్థి మడివి నాగేంద్రబాబు.

## పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం

### అంబేద్కర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు కోలపూడి యోహాన్



**హుజూర్ నగర్, డిసెంబర్ 10 (జనంసాక్షి):**
పట్టణంలోని 14 వ వార్డు తిలక్ ననగర్ అంబేద్కర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు కోలపూడి యోహాన్ ఆధ్వర్యంలో బీటెక్ సెకండ్ ఇయర్ చదువుతున్న పేద విద్యార్థినికి చదువుల నిమిత్తం 5000 రూపాయలు విద్యార్థిని తల్లి కుడితెట్టి కమల కి బుధవారం అందించారు. ఈ సందరరేగా అధ్యక్షులు కోల్లపూడి యోహాన్ మాట్లాడుతూ అన్ని దానాలోకల్లా విద్యా దానం చాలా గొప్పదని, చదువు ఉంటేనే ప్రతి వ్యక్తి మేధావిగా ఎదుగుతారని, సమాజంలో పేద కుటుంబంలో ఉన్న నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు ప్రతి ఒక్కరు కూడా చేతనైన సహాయం చేసి వారు చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఒక్క చదువే సమాజానికి వెలుగునిస్తుందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారని తెలిపారు. చదువుతోనే దేశం గర్వించే విధంగా మేధావి అయ్యాడని, ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ చేతనైన సహాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు కోలపుడి దయాకర్, సీఎస్ఐ చర్చి పాస్టర్ సర్జన్, అంగన్వాడి టీచర్ రేణుక, తిలక్నగర్ పెద్ద మాలలు, కుడీతొట్టి ఇర్మియ, కోల్లపూడి ఏసురత్నం, మామిడి ఇమ్మానుయేలు, కమిటీ సభ్యులు కోలపుడి డేవిడ్, మాద ఏసు, మామిడి వసంత్, కోలపుడి కాంతయ్య, జాన్ వెస్లీ, దగ్గుపాటి సతీష్, వనపట్ల బాలస్వామి, కోల్లపూడి సాగర్, శివనేని అబ్రహం, కుడితిట్టి సుధీర్, మామిడి ఇశ్రాయేలు, మామిడి కోటేశ్వరరావు, చింతమల్ల ప్రసాద్, కోలపూడి సతీష్, కుడితొట్టి మధు, కోల్లపూడి దినేష్, భారతం జయరాజ్, మామిడి నవీన్, కోలపూడి రాజశేఖర్, కుడుతొట్టి ఏసు, మామిడి సామెల్, తిరుపతిరావు, మామిడి డేవిడ్, గోలి రాజు, విక్రమ్, నిఖిల్, సన్నీ, పేతురు, అశోక్, ఇసాక్, సైదులు, సుధాకర్, సందీప్, కోలపుడి పద్మ, రాగి విజయ రాణి, మామిడి నేలమ్మ, కోల్లపూడి జ్ఞానమ్మ, కోలపూడి బాయమ్మ, మామిడి కాంతమ్మ, కోలపుడి మరియమ్మ, కుడితొట్టి భాగ్యమ్మ, సాధనాల నిర్మల, మాద రాణి, దగ్గుపాటి జ్యోతి, కోల్లపూడి సౌజన్య, కోల్లపూడి సుజాత, కోలపూడి శ్రీవిద్య, కుడితిట్టి కమల, నూకతొట్టి సుజయ్ కుమారి, కోలపూడి శ్రీలత, వినోద, శిరోమణి, మాణిక్యమ్మ, విజయ్ కుమారి, కాంతమ్మ, మేరమ్మ, పుష్ప, మేరమ్మ, సుగుణ, రత్తమ్మ, మేరీ, సుజాత, సరోజనమ్మ, మంగమ్మ, అంతటి నరసమ్మ పాల్గొన్నారు.

# పోలింగ్ కు సర్వం సిద్ధం: ఆర్డీ.వో శ్రీదేవి



**చండూరు డిసెంబర్ 10 (జనంసాక్షి)**
గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా దూరంగా ఉన్న పోలింగ్ కేంద్రాలకు ముందుగా ఎన్నికల సామాగ్రి పంపించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచనల మేరకు బుధవారం నల్లగొండ జిల్లా చండూరు రెవిన్యూ డివిజన్ గ్రామ పంచాయతీల పోలింగ్ కేంద్రాలను ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ, స్వీకరణకు చేసిన ఏర్పాట్లను బుధవారం ఆర్డీ.వో శ్రీదేవి పరిశీలించారు.పోలింగ్ సిబ్బందికి సామాగ్రిని పంపిణీ చేసే సమయంలో స్టాట్యూటరీ, నాన్ స్టాట్యూటరీ పేపర్ల ప్రాధాన్యతను తెలియజేశారు. అలాగే ప్రతి పోలింగ్ టీం వారికి సంబంధించిన జోనల్ అధికారి, రూట్ అధికారుల ఫోన్ నెంబర్లు కలిగి ఉండాలని తెలిపారు. ప్రసైడింగ్ అధికారులు, పిఓ డైరీ నిర్వహణ, టెండర్, ఛాలెంజ్ ఓట్ల విషయం లో తీసుకొనే జాగ్రత్తలు తెలియజేశారు. పోలింగ్ కేంద్రాలలో సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు. ఒకవేళ మెటీరియల్ సరిపోకపోతే తక్షణమే ఎం.పి.డి.ఒ దృష్టికి తీసుకురావాలన్నారు. ఆమె వెంట ఇంచార్జ్ తహసిల్దార్ నేలపట్ల నరేష్ ఎం.ఈ.ఓ ఊట్కూరు సుధాకర్ తదితరులు ఉన్నారు.



# ప్రజల సేవే లక్ష్యం దంతూర్ గ్రామ అభివృద్ధే ధ్యేయం

### బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బత్తుల మాధవి శ్రీశైలం

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 10 (జనంసాక్షి):**
భూదాన్ పోచంపల్లి మండలం దంతూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బత్తుల మాధవి శ్రీశైలం బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో సర్పంచ్‌గా, ఎంపీటీసీగా చేసిన అనుభవాన్ని గ్రామాభివృద్ధికి మరింత సమర్థంగా వినియోగిస్తానని తెలిపారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు ప్రభుత్వ పథకాల సక్రమ అమలే తన ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజలతో నిరంతరం సంబంధం కొనసాగిస్తూ ప్రతి సమస్యను గుర్తించి తక్షణ పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజల ఆశీర్వాదంతో మరోసారి అవకాశం లభిస్తే దంతూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు పూర్తి అంకితభావంతో పని చేస్తానని సర్పంచ్ అభ్యర్థి బత్తుల మాధవి శ్రీశైలం భరోసా ఇచ్చారు.

# తక్కెళ్ళపాడు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా

## గ్రామ అభివృద్ధికి ప్రత్యేక విజన్

### టిఆర్ఎస్ అభ్యర్థి గాదె రాజేశ్వరి సైదులు



**మిర్యాలగూడ, డిసెంబర్ 10,( జనంసాక్షి)**
తక్కెళ్ళపాడు గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి ప్రత్యేక విజన్ తో గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని మిర్యాలగూడ మండలం తక్కెళ్ళపాడు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా యువ నారీ కెరటం గాదే రాజేశ్వరి సైదులు అన్నారు కూలి చేసుకునే పేద కుటుంబమైనప్పటికీ, కెసిఆర్ ఉద్యమ స్ఫూర్తితో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానంటూ ప్రజాసేవ చేసేందుకు ముందుకు వచ్చింది. గ్రామంలో ఎస్సీ మహిళలకు రిజర్వేషన్ రావడంతో అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి బాట పట్టిస్తానంటూ బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా రంగంలోకి దిగింది రాజేశ్వరి. భర్త సైదులు, గ్రామ మాజీ సర్పంచ్ చౌగాని భిక్షం గౌడ్ ల మద్దతుతో ఇంటింటికి తిరుగుతూ గ్రామం లో తాను చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ముమ్మరంగా ప్రచారం చేస్తుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్ల, డ్రైనేజిల ఏర్పాటు చేసి,నూతనంగా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తానని, పోటీ పరీక్షలకు వెళ్లే విద్యార్థులకు బస్సు చార్జీలు మొత్తం తామే భరిస్తాం అంటున్నారు. రైతులు కల్లాల వద్దకు వెళ్లేలా రోడ్లను బాగు చేస్తామని, మహిళలకు పొదుపు సంఘాల ద్వారా లోన్లు ఇప్పించి స్వయం సంపాదన తో ఆర్థికంగా నిలబడేలా పూర్తి సహకారం అందిస్తామన్నారు. గ్రామస్తులకు స్వచ్ఛమైన మంచినీరు అందించేందుకు వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే నిధులను గ్రామ అభివృద్ధి కోసమే ఖర్చు చేసి, అన్ని రంగాల్లో గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఒక్కసారి సర్పంచ్గా తనకు అవకాశం కల్పించాలని కోరారు.వారి వెంట మాజీ సర్పంచ్ చౌగాని బిక్షం గౌడ్, పలువురు వార్డ్ అభ్యర్థులు,బి ఆర్ ఎస్ కార్యకర్తలు వున్నారు.



# ఏకగ్రీవ సర్పంచులకు ధృవపత్రాల అందజేత

**చౌటుప్పల్ డిసెంబర్ 10(జనంసాక్షి)**
మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచులకు ఎన్నికల ధృవీకరణ పత్రాలు అందజేశారు.కొయ్యలగూడెం ఎన్నికల క్లస్టర్ అధికారి గిరిధర్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికైన ఎల్లంబావి సర్పంచ్ గంజి వనజా కృష్ణ, రెక్కల మహేందర్ రెడ్డి ధృవీకరణ పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ధృవపత్రాలు అందుకున్న అనంతరం, సర్పంచులు గంజి వనజా కృష్ణ, రెక్కల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, తాము తమ గ్రామాల అభివృద్ధికి పూర్తి బాధ్యతగా కృషి చేస్తామని, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని పేర్కొన్నారు. అనంతరం ఎన్నికైన సర్పంచులను వారి అభిమానులు, పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, పెద్దగోని రమేష్, బొబ్బిళ్ళ మురళి, కంది భూపాల్ రెడ్డి, సంద గళ్ళ సతీష్ గౌడ్, గోశిక వినయ్, బడుగు శ్రీనివాస్, గోశిక రవి, కాంశెట్టి చంద్రశేఖర్, ఎల్లం బావి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కంది రవికాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి గ్రామాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తా

### ఎస్ లింగోటం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భీమిడి ప్రదీప్ జి



**చౌటుప్పల్ డిసెంబర్ 10 (జనంసాక్షి)**
గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో పోటీ చేస్తున్న తనకు ప్రజలు ఆశీర్వదించా లని ఎస్.లింగోటం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భీమిడి ప్రదీప్ జీ అన్నారు. బుధవారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలను ఆప్యాయంగా పలకరించి కత్తెర గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే ప్రభుత్వం దగ్గరికి ఎమ్మెల్యే దగ్గరకు వెళ్లలేరని గ్రామంలో ఏ రకంగా అయినా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉండదని కావున గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఓటు వేయాలని కోరారు. ఎన్నికలు గ్రామ అభివృద్ధికి సంబంధించిన ఎన్నికలని, మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉందనీ కావున పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నన్ను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధిని సాధిస్తానని తెలిపారు.

## ఎన్నికలను ప్రజాస్వామ్య

# పండుగగా భావించాలి

## ఎస్ రమణారెడ్డి

### ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ దేవరకొండ



దేవరకొండ రెవెన్యూ డివిజన్ పరిధిలోని 9 మండలాలలో 269 గ్రామపంచాయతీలకు గాను 42 గ్రామపంచాయతీలు, 2206 వార్డ్ లలో 596 వార్డులు ఏకగ్రీవం అయ్యాయని దేవరకొండ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో ఎస్ రమణారెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17 న పోలింగ్ జరిగే 227 గ్రామపంచాయతీలకు గాను 721 సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉన్నారని, అదేవిధంగా 1603 వార్డు మెంబర్ స్థానాలకు లకు గాను 4198 మంది సభ్యులు బరిలో ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల విధులు పకడ్బందీగా, సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాల చుట్టుపక్కల 100 మీటర్ల పరిధిలో గుంపులు గూమి కూడటం పూర్తిగా నిషేధించబడిందని, ఎన్నికల సమయంలో ఉద్రిక్తత సృష్టించడం ఓటర్ల పై ఒత్తిడి చేయడం వంటి చర్యలు జరిగితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలందరూ ఎన్నికలను ప్రజాస్వామ్య పండుగగా భావించి ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.
జనం సాక్షి , దేవరకొండ

# ప్రజా సేవే లక్ష్యం దంతూర్ గ్రామ అభివృద్ధే ధ్యేయం

### బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 10 (జనంసాక్షి):**
భూదాన్ పోచంపల్లి మండలం దంతూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్ బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో సర్పంచ్‌గా, ఎంపీటీసీగా చేసిన అనుభవాన్ని గ్రామాభివృద్ధికి మరింత సమర్థంగా వినియోగిస్తానని తెలిపారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు ప్రభుత్వ పథకాల సక్రమ అమలే తన ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజలతో నిరంతరం సంబంధం కొనసాగిస్తూ ప్రతి సమస్యను గుర్తించి తక్షణ పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజల ఆశీర్వాదం తో మరోసారి అవకాశం లభిస్తే దంతూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు పూర్తి అంకితభావంతో పని చేస్తానని సర్పంచ్ అభ్యర్థి బత్తుల మాధవి శ్రీశైలం భరోసా ఇచ్చారు.

## గుర్రంపోడు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి

## జాల యాదయ్య ఇంటింటి ప్రచారం

**గుర్రంపోడు:డిసెంబర్ 10(జనంసాక్షి)**
నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్ర గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేస్తున్న గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన జాల యాదయ్య యాదవ్ బుధవారం గుర్రంపోడు గ్రామపంచాయతీ పరిధిలోని శాంతినగర్ వద్దిరెడ్డి గూడెం గ్రామాలలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి సర్పంచ్ ఎన్నికలలో కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లను కలిసి ఒకసారి తనను గుర్రంపోడు సర్పంచిగా గెలిపించి ఆశీర్వదిస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

